RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 121 గురువారం, ఫిబ్రవరి 27 2025 , పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## దేశవ్యాప్తంగా
# మహా శివరాత్రి పర్వదినం

**జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు**
**వేములవాడలో శివరాత్రి సందడి**
**భారీగా తరలివచ్చిన భక్తజనం**
**ప్రధాన ఆలయాలకు పోటెత్తిన జనం**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:** దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవా లయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.వారణాసి, ఉజ్జయిని, సోమ్‌నాథ్ వంటి ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరక్‌పూర్‌లో సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేశారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దంపతులు ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజులు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో తెల్లవారుజామున భస్మ హారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురు చూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్‌లోని ధాకే శ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయంబ కేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరి ంచారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్ లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గుజరాత్‌లోని సోమ్‌నాథ్ ఆలయంలో వేకువజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. రామేశ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సముద్రస్నానాలు ఆచరించి శివుడి దర్శనం చేసుకు న్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న శివాలయాల్లో వేకువ జామునుంచే భక్తుల రద్దీ పెరిగింది. శ్రీకాళహస్తిలోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో ఆలయ దర్శనం కోసం వస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెల్లవారుజామున హనుమకొండ లోని వెయ్యి స్తంభాల గుడిలో పూజలు నిర్వహించారు. గ్వాలియర్‌లో ఉన్న అచలేశ్వర్ ఆలయంలో కూడా భక్తులు పెద్దగా ఎత్తున దర్శనాలు చేసుకున్నారు. ఏపీలోని శ్రీశైలంలో కూడా భారీగా పూజలు నిర్వహించారు.

మిగతా 2లో...

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ
# ఎన్నికలు



### ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి26:** తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు.విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు

మిగతా 2లో...

### ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు



**హైదరాబాద్,ఫిబ్రవరి26:** తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి.

### దోషులుగా తేలిన నేతలపై
## జీవిత కాలం నిషేధం
**సుప్రీంలో కేసుపై స్పందించిన కేంద్రం**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:** వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.

### కుంభమేళాలో
# హరహరమహదేవ్
**భారీగా తరలివచ్చిన భక్తజనం**
**చివరిరోజు..శివరాత్రి కావడంతో పుణ్యస్నానాలు**



**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి26:** ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవంగా మొదలైన మహాకుంభమేళాకు చివరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు పుణ్యస్నానాలకు పోటెత్తారు. పుణ్య తిథి కావడంతో భారీగా భక్తుల తరలివచ్చారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక వేడుక ఇక ముగియనుంది. ఈక్రమంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు తరలివచ్చారు. 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీ సంగమం ఘాట్లు మార్మోగాయి. ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు రాష్ట్రప్రభుత్వం పేర్కొంది. ఈ కుంభమేళాలో నేడు చివరి అమృత్ స్నానం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అధికారులు భక్తులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు. ఇక, ఈ ఏర్పాట్లను గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూమ్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు
# అనుమతి ఇవ్వండి

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:** హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతిం చాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.

### గరళకంఠుడి కృప
## అందరిపై ఉండాలి
**రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి26:** రాష్ట్ర ప్రజలకు బీఆ ర్ఎస్ అధినేత కేసీఆర్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలు ఉండాలని ప్రార్థించారు.

మిగతా 2లో...

## మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు
**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:** హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం కేంద్ర కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఆరోపించారు. బుధవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ అంశాలపై స్పందించారు. ప్రధానితో భేటీ సందర్భంగా 5 ప్రధాన అంశాలపై విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ కమ్ రైలు ప్రాజెక్టు, డ్రైపోర్టు, రక్షణరంగ ప్రాజెక్టులకు సహకరించాలని కోరినట్టు తెలిపారు.'కాళేశ్వరంపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా చనిపోయారు. ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు. ఈ అనుమానాస్పద మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. జ్యుడిషియల్ విచారణ ఎందుకు కోరట్లేదు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై సాంకేతిక నివేదికలు రాకుండా ప్రస్తుతం ఏమీ మాట్లాడను. ఫోన్ ట్యాపింగ్ కేసులో విదేశాల్లో ఉన్న వారిని తీసురావాల్సిన బాధ్యత ఎవరిది? త్వరలో డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోంది.

మిగతా 2లో...

## జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన
**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి26:** నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాలను పున ర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణ మిస్తుందని ఆయన హెచ్చరించారు.

### ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి
# హైదరాబాద్
**బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,ఫిబ్రవరి26:** హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థి రమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నా రు. బుధవారం బయో ఏషి యా-2025 సదస్సు ముగింపు కార్యక్రమ ంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రం గాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమ తులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మా సూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు.

మిగతా 2లో...



### సొరంగంలో రెండ్రోజుల్లో
## ఆపరేషన్ పూర్తి
**నిపుణులు అదేపనిలో ఉన్నారన్న ఉత్తమ్**

**హైదరాబాద్,ఫిబ్రవరి26:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొరంగమార్గంలో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు .. రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాద స్థలికి చేరుకునేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు వివరించారు. దేశ సరిహద్దుల్లో టన్నెల్స్ నిర్మించే నిపుణులు, ఎక్కడ టన్నెల్ ప్రమాదం జరిగినా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటు న్నామని తెలిపారు.

మిగతా 2లో...

# ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మన ప్రజా ప్రతినిధి మెదక్ ఫిబ్రవరి26:**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి రాష్ట్ర, జిల్లా ప్రజలు పాడిపంటలు, సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలి అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలి ప్రభుత్వం నుంచి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల దుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబం సమేతంగా పట్టు వస్త్రాల సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఇంతకుముందు జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలన్నారు.మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగసానిపల్లి లో ఉన్న ప్రతిష్టాత్మక మహిమాన్విత




ఏడుపాయల జాతర శివరాత్రి మొదలుకొని మూడు రోజులు జరుగుతుందని ఈ జాతరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు ,ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు.రాష్ట్ర, జిల్లా ప్రజలు పాడిపంటలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ పుణ్యక్షేత్రం

### ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్బంగా వనదుర్గభవని మాతకు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు..

**మన ప్రజాప్రతినిధి మెదక్ ఫిబ్రవరి 26:**ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటు చేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్. వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం ఎర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి గారు తెలిపారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ అమ్మ వారి వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు.. ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.నేడు అమ్మవారి ఆలయంలో శివరాత్రి జాగారాలు, పూజలు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి అని తెలిపారు.భక్తులు మెచ్చే కోరిన కోరికలు తీర్చే దేవత



గా పిలవబడే వనదుర్గ అమ్మవారి జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోతాయని అని అన్నారు. నేడు వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకున్నారని వివరించారు. వీరంతా వనదుర్గ గుడి ప్రదేశంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల కింద బస చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, బస్సులు, విద్యుత్ దీపాలతో అలంకరణ, భక్తులకు త్వరగా దర్శనం కల్గించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో ఏడుపాయల్లో భక్తుల రద్దీ నెలకొంది. అని చెప్పారు. జాతర సందర్భంగా వనదుర్గా భవాని మాత ప్రధాన ఆలయాన్ని, మండపాన్ని, ధ్వజస్తంభాన్ని రంగు రంగుల పువ్వులతో శోభాయమానంగా అలంకరించాలన్నారు. ఏడుపాయ ల మహా జాతర ప్రధానంగా మూడు రోజులు జరుగుతుంది. నేడు మహాశివరాత్రి, రెండో రోజు జాతర వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బండ్ల బోనాలు ఊరేగింపు, మూడో రోజు ఆదివారం రథోత్సవం ఉంటాయన్నారు.ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కలెక్టర్ నేతృత్వం లో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పా ట్లు చేశామని తెలిపారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, బస్సులు, హెల్త్ క్యాంప్లు, గజ ఈతగాళ్లు ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం మని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ వాహనం తనిఖీ



**మనప్రజాప్రతినిధి//కొండపాక:**కొండపాక 108 అంబులెన్స్ వాహనాన్ని దుద్దెడ గ్రామంలో బుధవారం సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ హరి రామ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని రకాల ఎమర్జెన్సీ మెడిసిన్స్ ఉన్నాయా లేదా అని పూర్తిస్థాయిలో క్షుణంగా తనిఖీ చేశారు. పలు రికార్డ్స్ ను పరిశీలించి, వివిధ రకాల సంఘటనలో అందించే ప్రథమ చికిత్స ఆంబులెన్స్ లో ఉండే పరికరాలను ఏ సమయంలో బాధితులకు ఉపయోగిస్తారని మెడికల్ టెక్నీషియన్ మహేందర్ ను అడిగారు, వెహికిల్ కండిషన్ ఏ విధంగా సక్రమంగా ఉందా లేదా అని కూడా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్ పైలెట్ రమేష్ ఉన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు







**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 26, :**చేగుంట మండలం లో ఉన్న పలు గ్రామాలలో ఉన్న శివాలయం దగ్గర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద వేద పండితులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయాల వద్ద ఉదయం నుంచి భక్తులు వేలాదిగా తరలి రావడంతో క్యూ లైన్ లో ఉండి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. చేగుంట పట్టణ కేంద్రం లో ఉన్న శివాలయం వద్ద వివిధ పార్టీల జిల్లా, మండల నాయకులు, స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్ లు అన్ని ఏర్పాట్లు చేశారు.

## నీలాద్రి శివయ్యకు మొర పెట్టుకున్న ఎంపి రామ సహాయం!



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 26 :**ఖమ్మంజిల్లా పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి ప్రాంతంలో వెలసిన శ్రీ నీలాద్రీశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారిని ఇరిగేషన్ శాఖ రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయబాబు,ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డిలు దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొని,సుగంధ ద్రవ్యాలతో కూడిన పంచామృతాభిషేకం జరిపించి, పరమేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.పొంగులేటి,మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# నిండు ప్రాణాన్ని కాపాడిన సత్యవేడు నియోజక వర్గ పేదల పెన్నిది ఎంఎల్ఏ కోనేటి ఆది మూలం...

**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా :**ఆపదలో నేనున్నాను అని ఒక యువ ప్రాణాన్ని కాపాడిన ఎంఎల్ఏ వరదయ్య పాలెం మండలం నెల్లటూరు గ్రామ పంచాయతీ నెల్లటూరు హరిజనవాడ గ్రామం నకు చెందిన శివ కుమార్ అనే యువకుడు అపాచీ పరిశ్రమలో విధులకు బయలు దేరి బైక్ మీద వెళ్తుండగా గూడలవారిపాలెం, మిట్టకండ్రిగా అటవీ ప్రాంతంలో ఆకస్మాత్తుగా పంది అడ్డు రావటంతో కంట్రోల్ చేయలేక బైక్ను పంది తగిలి కింద పడిన యువకుడు తలకు బలమైన గాయం తగల డంతో స్థానికుల సహాయంతో శ్రీకాళహస్తి లోని MGM హాస్పిటల్ కు చేర్చారు..అక్కడ వైద్యులు చికిత్స చేయలేము అని తెలపడం తో దిక్కు తోచని



పరిస్థితిలో వెంటనే పేదల పెన్నిధి అని సహాయం చేస్తాడు దళితులకు అనే నమ్మకంతో ఫోన్ చేయగానే గౌరవ సత్యవేడు శాసన సభ్యులు ఆదిమూలం వెంటనే స్పందిం చి సిబ్బందితొ మాట్లాడి అక్కడ వైద్యులతొను ఫోన్లో మాట్లాడి వెంటనే వైద్యం అందించండి అని చెప్పి అతనికి తక్షణం చికిత్స చేయండి అని తెలపడంతో డాక్టర్ లు వెంటనే స్పందించి చికిత్స అందించ డంతో ప్రాణా పాయం తప్పి శివ కుమార్ ప్రాణాలతో బయట పడ్డారు. .వారికి మాట సహాయం చేసిన ఎంఎల్ఏ కోనేటి ఆది మూలం కీ,వైద్యులకు శివకుమార్ తల్లితండ్రి ధన్యవాదాలు తెలిపారు.

## చక్రవర్తి హాస్పిటల్ లో పెయిన్ క్లినిక్ ప్రారంభించిన మంత్రి సీతక్క ఎమ్మెల్యే నాయిని





### 5 వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఎమ్మెల్యే

**హనుమకొండ, ఫిబ్రవరి 26 (మన ప్రజా ప్రతినిధి) :**హనుమకొండ పట్టణంలోని బాలసముద్రంలోని చక్రవర్తి దవాఖాన 5 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన పెయిన్ క్లినిక్ సెంటర్ ముఖ్య అతిథులు ప్రారంభించారు కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలని 5 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చక్రవర్తి దవాఖాన యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు వైద్యరంగంతో పాటు సామాజిక సేవ కార ్యక్రమాలు చేపడుతున్న హాస్పిటల్ యాజమాన్యం డా ఎం తరుణ్ రెడ్డిని అభినందించారు అనంతరం ఎమ్మెల్యే నాయిని మహా శివరాత్రి సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్రం వారు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల పండుగ వేషధారణ సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు ఈ కార ్యక్రమంలో స్థానిక నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రామగిరి శ్రీ వాలీశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే ఆదిమూలం పూజలు



**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా. :**మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం పిచ్చాటూరు మండలం రామగిరి శ్రీ వాలీశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం 4 గంటలకు రామగిరికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ ఈఓ లత సాదరంగా స్వాగతం పలికారు.ఆలయంలో కొలువుదీరిన శ్రీ కాళభైరవ స్వామిని దర్శించుకుని అనంతరం ఎమ్మెల్యే మూలవిరాట్ శ్రీ వాలీశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈఓ లత ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలు చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం

**వరంగల్, ఫిబ్రవరి 26 (మన ప్రజా ప్రతినిధి) :**యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వరంగల్ స్టేషన్ రోడ్డులో ఉన్న ఆకారపు గుడిలో 1000 మంది శివ భక్తులకు అరటి పండ్లు అంగూర, ఖర్జూర చెర్రీస్ సంత్రాలు ఈ 5 రకాల పండ్లును పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంట రవికుమార్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కుసుమ సతీష్, ఇంతేజర్గంజ్ సీఐ యంఏ షుకూర్ వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ ఆకారపు గుడి అయ్యగారు లంక శివ యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె




రాజు స్విమ్మర్ రాజు కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ కోలా రాజేష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ అలువల పృథ్వి ఉప్పర పల్లి రాజ్ కుమార్ మునిగాల రాంప్రసాద్ ఊరటి రవికుమార్ సిరిపోతుల రవికుమార్ కన్నె జశ్వంత్ కనుకుంట్ల రంజిత్ చెన్నూరు వంశీ సృజన జ్యోతి భావన బిటుకూరి యాకయ్య పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ హైకోర్ట్ అడ్వకేట్ చెలిమల్ల అశోక్ కుమార్ తూనం రాము సిఐ ఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ మండల భూపాల్ మోడెం రాజశేఖర్ గౌడ్ నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది

## దేవాలయానికి లైట్లు బహూకరణ అభినందనీయం



**మనప్రజాప్రతినిధి//పెన్ పహాడ్ ఫిబ్రవరి 26:** మండల పరిధిలోని నాగులపహాడ్ శివాలయలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో లైటింగ్ కొరకు పదివేల రూపాయల తో కూడిన ఎల్ఈడి లైట్లను నాగులపహాడ్ గ్రామానికి చెందిన ఎలుక సైదులు మమత దంపతులు శివాలయానికి పదివేల విలువగల లైట్లను ఆలయ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బహుకరించారు. ఈ సందర్భంగా ఎలుక సైదులు మమత దంపతులు మాట్లాడుతూ నాగులపహాడ్ శివాలయానికి ఎల్ఈడి లైట్లు బహూకరించే అవకాశం రావడం మాకు ఎంతో పుణ్యఫలమని శ్రీ త్రికుంటేశ్వర దేవత మూర్తుల ఆశీర్వాదాలు మాపై ఉండాలని వారు దేవతమూర్తులను కోరుకున్నారు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు జానకి రాములు గౌడ్, సంకరమద్ది నిరంజన్ రెడ్డి ,బూరుగు అంజయ్య, సంకరమద్ది దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## అల్వాల గ్రామం లో
# శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం.



**వనపర్తి జిల్లా మన ప్రజా ప్రతినిధి** : పెద్దమందడి మండలం ఆల్వాల గ్రామంలో బుధ వారం శివరాత్రి మహెూత్సవా కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు, భక్తులు దేవాలయంలో తెల్ల వారుజాము నుండి నిండు ఉపవసలతో, భక్తి శ్రద్ధలతో బజనల పాటలతో మహా శివుడినీ కొలిచి అభిషేకించారు. అనంతరం గ్రామస్తులు శివపార్వతుల కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్ని చేపట్టి.. కార్యక్రమానికై గ్రామ పొలిమేర దగ్గరలో ఉన్న పుట్టమన్ను తీసుకొచ్చి తదుపరి కళ్యాణ మహెూత్స వాన్ని ఘనంగా నిర్వహించి జాగర కార్యక్రమం లో పాల్గొన్నారు. శివపార్వతుల కళ్యాణ మహెూత్సవాన్ని చూడటానికే గ్రామస్తులు, భక్తులతో దేవాలయం కెక్కిరిసిపోయింది.

# మహాన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా!





**సత్తుపల్లి,ఫిబ్రవరి 26, మన ప్రజాప్రతినిధి న్యూస్:-** బుధవారం ఖమ్మంజిల్లా తల్లాడ మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలో జరిగిన మహాశివరాత్రి వేడుకలలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన మహాన్నదానంలో రాగమ యి పాల్గొని భక్తులకు వడ్డించారు. ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు మట్టా కు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# చీర్ల జనార్ధన్ కు మాతృవియోగం

## పరామర్శించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిచిన్నారెడ్డి



**వనపర్తి. జిల్లా 26. మన ప్రజా ప్రతినిది** :కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేరళ జనార్ధన్ కు మాతృ వియోగం. విషయం తెలుసుకున్న వెంటనే, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్. జి. చిన్నారెడ్డి కీళ్ల జనార్ధన్ ఓదార్చారు. తికాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల జనార్ధన్ కు మాతృవియోగం. చ వివారాల్లోకి వెళ్తే..వనపర్తి పట్టణ 9 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీర్ల జనార్ధన్ తల్లి చీర్ల రేవతమ్మ మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్. జిల్లెల. చిన్నారెడ్డి, ఆమె పార్తివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. చీర్ల జనార్ధన్ ను ఓదార్చి ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పారు .జనార్ధన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, బాబా, అబ్దుల్లా, విజయ్ ,వెంకటేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే



**వనపర్తి. జిల్లా 26. మన ప్రజా ప్రతినిధి** :శివరాత్రి పర్వదినం సందర్భంగా, వనపర్తి శాసనసభ్యులు సభ్యుడు తూడి మేఘారెడ్డి, బుధవారం అడ్డాకల్ మండలం కందూరు గ్రామంలో గల స్వయంభు రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రాశస్తం ఉందని, కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న స్వయంభు రామలింగేశ్వరుని దర్శించుకుంటే ఏకంగా కాశీ విశ్వేశ్వరున్ని దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కందూరుకు మరో చరిత్ర ఉందని ఇక్కడ ఉన్న కల్ప వృక్షాలు మరెక్కడా లేవని ఆయన అన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**మనప్రజాప్రతినిధి// దుబ్బాక:**స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మహాశివరాత్రి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్ పేట భూంపల్లి మండలం శ్రీ కూడవెల్లి రామ లింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్య రాజిరెడ్డి స్వాగతం పలికారు..శ్రీ రామలింగేశ్వర స్వామి అనుగ్రహం అందరికీ లభించాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం: తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్!

## వేంసూరు కు చేరుకున్న పోలింగ్ సిబ్బంది!



**సత్తుపల్లి, ఫిబ్రవరి 26, మన ప్రజాప్రతినిధి న్యూస్:-** గురువారం జరగనున్న నల్లగొండ,వరంగల్,ఖమ్మం వుమ్మడి జిల్లాల ఉపాధ్యయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం అయ్యిందని ఖమ్మం జిల్లా వేంసూరు తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్ మీడియాకు బుదవారం తెలిపారు. బుదవారం సాయంత్రానికే పోలింగ్ సిబ్బంది మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 121 వ పోలింగ్ కేంద్రానికి చేరుకోగా వారిని తహశీల్దార్ కలిశారు. మొత్తంగా మండలంలో 65 మంది ఓటర్లు ఉన్నారని బాబ్జీ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో:- రెవిన్యూ ఉద్యోగులు హరి ప్రసాద్,అజయ్, యాకూబ్ పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదిననా అల్పాహారం వితరణ







**ప్రజాప్రతినిధి ఏర్పడి మండలం.:** ఏర్పేడు మండలం రచపాలెం గ్రామంలో ఉన్న స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వేచ్ఛ ఫౌండేషన్ వాలంటీర్ నీలిమ సహకారంతో శ్రీలక్ష్మి నరసింహ చరట బుల్ ట్రస్ట్‌లో ఉన్న పెద్దవాలకు వికలాంగులకు శివ రాత్రి పర్వదినన అల్పాహారం పంపిణి చేశామని స్వేచ్ఛ ఫౌండేషన్ వంశీ యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా వంశీ యాదవ్ మాట్లాడుతూ ఇట్టికోట ఆదిలక్ష్మి మొదటి వర్ధంతి సందర్భంగా నీలిమ వాళ్ళ కుటుంబ సభ్యులు శ్రీలక్ష్మి నరసింహ చరటబుల్ ట్రస్ట్‌లో అల్పాహారం వితరణ చేసారని తెలిపారు ఈ కార్యక్రమం లో స్వేచ్ఛ ఫౌండేషన్ వంశీ యాదవ్ వాలంటీర్ నీలిమ శ్రీలక్ష్మి నరసింహ చరటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శైలజ సెక్రటరీ రాజేష్ పాల్గొన్నారు.

# రుద్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

## డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్** :మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం కొండపాక మండలంలోని వివిధ గ్రామాలలో రుద్రాక్ష ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. కొండపాక ఆలయంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి రుద్రాయిశ్వర ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపాక గ్రామంలో ఉన్న హిందూ దేవాలయం కాకతీయుల కాలంలో నిర్మించబడిన ఈ ఆలయం అత్యంత పురాతన శివాల యముగా అత్యంత పెద్ద ఎత్తున శివలింగంగా ప్రసిద్ధి చెందింద న్నారు. రుద్రేశ్వరుని ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని కోరారు, అందరినీ చల్లగా చూడాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు ఎన్నికల వ్యయంపైన
# తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జి. చిన్నారెడ్డి



**వనపర్తి. జిల్లా 26. మన ప్రజా ప్రతినిధి** :హరీష్ రావు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలల, అభ్యర్థి ఎన్నికల వ్యాయంపై అవగాహన లేకుండా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని రాష్ట్ర ప్రవళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హరీష్ రావు అవగాహన లేకుండా, లోకల్ నాయకుల సమాచారంతో తప్పుడు ఆరోపణలు చేయొద్దని సూచించారు. ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ఎంపీ ఎన్నికకు 95 లక్షలు ఖర్చు పెట్టాలే, శాసనసభ ఎన్నికకు 40 లక్షలు ఖర్చు పెట్టాలే, జెడ్పిటిసి ఎన్నికకు లక్ష 60 వేలు ఖర్చు పెట్టాలే, ఎంపీటీసీకి 80 వేలు ఖర్చు పెట్టాలే, సర్పంచ్ ఎన్నికకు ఐదు నుంచి ఆరు వేలు ఉన్న ఓటర్ల గ్రామానికి రెండున్నర లక్షలు మాత్రమే ఖర్చు పెట్టాలని నియమాలు ఉన్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎలాంటి వ్యయ పరిమితి లేదని తెలుసుకోవాలని సూచించారు. మీరు అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎంత ఖర్చు పెట్టారో అందరికీ తెలుసని, అది మరిచి ఈరోజు విమర్శలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డి తో నాకు డబ్బులు వస్తున్నాయని ఆరోపణలు సరికావని ఏవైనా ఆధారాలు ఉంటే చూపించాలని అన్నారు. బిజెపి నాయకులు నారాయణ ప్రెస్ మీట్ పెట్టి, వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే వర్గంగా ,చిన్నారెడ్డి వర్గంగా ఏర్పడి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపణలు చేయడం తగదు అని హెచ్చరించారు. మార్చి 2న సీఎం రేవంత్ రెడ్డి గారి రాకతో వనపర్తి నియోజకవర్గం లో వెయ్యికోట్ల పనులకు ఎమ్మెల్యే , ఎంపీ శ్రీకారం చుట్టారని అంత కన్నా ఈ నియోజకవర్గానికి ఏ విధంగా అభివృద్ధిని చేయాలో చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రి గారి కార్యక్రమంలో అందరం పాల్గొంటూ విజయవంతం చేస్తామని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎప్పటికీ అధికారంలోకి రాదు అని అన్నారు. గోపాల్పేట్ మార్కెట్ యార్డ్ విషయంలో మండల కేంద్రంలో పెడితే మండలం అభివృద్ధి చెందుతుందనే మార్కెట్ యార్డ్ పెట్టాలని సూచించానని దానిని తప్పుగా చిత్రీకరిస్తూ అడ్డుకుంటున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని హెచ్చరించారు. పోలికపహాడ్ గ్రామ సర్పంచిగా సత్యశిలారెడ్డి పోటీ చేసే సమయంలో అభ్యర్థిగా సుధాకర్ రెడ్డి పోటీ చేశారు. సుధాకర్ రెడ్డి గారు లోక్ నాథ్ రెడ్డి గారి దగ్గర బంధువు కావున నేను లోక్ నాథ్ రెడ్డి తో మాట్లాడి అతనిని విత్ డ్రా చేయించి ఏకగ్రీవం చేశామని తెలిపారు. 2004 లో ఎమ్మెల్యేగా నేను ఉన్న సమయంలో గోపాల్పేట్ 16 ఎంపీటీసీ స్థానాలలో 8 కాంగ్రెస్, 8 టిడిపి గెలిచాయని, అప్పటి టిడిపి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే నాగం జనార్దన్ రెడ్డి హాల్లో కూర్చున్న, నా ప్రత్యేక చొరవతో ప్రభావతి ని ఎంపీపీగా చేశామని ఆ కృతజ్ఞత మరిచి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఒక ఆడబిడ్డ ఆవేశంగా మాట్లాడటం తప్పు అని ఒక చెల్లెలుగా మానుకోవాలని సూచించారు. వనపర్తి నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వాలు చేశామని సభ్యత్వ రుసుము నా సొంత డబ్బుతో చెల్లించాలని అన్నారు. రాజశేఖర్ రెడ్డి లాంటి గొప్ప వ్యక్తికి భయపడకుండా 2001 లో 41 మంది ఎమ్మెల్యేలతో తెలంగాణ రాష్ట్రం కావాలని సోనియా గాంధీ కి వినతి పత్రం ఇచ్చానని అప్పటి తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమం మొదలైందని అన్నారు. కె.రామచంద్ర మూర్తి సీనియర్ పాత్రికేయలు ఒకానొక సందర్భంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అత్యంతగా ఇష్టపడ్డ ఏకైక వ్యక్తి చిన్నారెడ్డి గారే అని చెప్పేవారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ , రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కమ్మర్ మియా, వనపర్తి పట్టణమున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్ , సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు , పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి మండల్ వైస్ ఎంపీపీ సురేష్, సీనియర్ నాయకులు బాబా, నాగార్జున, పరుశరాములు, వెంకటేశ్వర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కోళ్ల వెంకటేష్, గడ్డం వినోద్, అంజిరెడ్డి , చంద్రశేఖర్, సొప్పరి రమేష్, అబ్దుల్లా, విజయ్, నందిమల్ల రాము, ఇర్ఫాన్, వెంకటేష్, కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# స్థానిక శివాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ప్రత్యేక పూజలు





**నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపాలిటీ స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి. ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ శివయ్య కృపతో అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో కష్టాలన్నీ తొలగి ప్రశాంతంగా కలకాలం ఉండాలని కోరుకుంటూన్నానని అన్నారు, అదేవిదంగా ప్రతి ఒక్కరికి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, గరిడేపల్లి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు ప్రార్ధన పోయిన విజయ్, బిజెపి సీనియర్ నాయకులు తాళ్ళ నరేందర్ రెడ్డి, జెనగల శ్రీనివాసు, చిత్తలూరు సోమయ్య, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ మండలంలో అక్రమ లేఅవుట్ కు నోటీసులు

**జోరుగా ఫామ్ ల్యాండ్ దందా**
**నోటీసులు జారీ తో సరిపెడుతున్న అధికారులు**
**ప్రభుత్వ అదాయానికి**
**గండి కొట్టిస్తున్న అధికారులు**
**అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన**
**జిల్లా బీఎస్పీ పార్టీ ఇంచార్జి మోహన్**
**రియల్ బ్రోకర్లకు పలువురు అధికారుల అండ**
**నాలా కన్వెన్షన్ లేకుండా**
**ఒక్కొక్క గుంటగా రిజిస్ట్రేషన్**
**అల్లదుర్గం -మెటలకుంట ప్రధాన రహదారి పక్కన**
**అక్రమ లేఅవుట్ లో యెదేచ్ఛగా క్రయవిక్రయాలు.**
**అధికారులను మ్యానేజ్ చేస్తూ చక్రం తిప్పుతున్న**
**ఓ ఔట్ సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్**
**అక్రమ లేఅవుట్ నిర్వహకులతో అధికారులు**
**చేతులు కలిపరనే ఆరోపణలు.**







**అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేసిన సంగారెడ్డి జిల్లా బీఎస్పీ పార్టీ ఇంచార్జి మోహన్**

**మన ప్రజా ప్రతినిధి సంగారెడ్డి :**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామ శివారులో ఫామ్ ల్యాండ్ దందా యాదేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ అదాయానికి గండి పడుతున్నా అధికారులు తూతుమంత్రంగా నోటీసులిచ్చి చేతులు దులుపుకుండటం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాగ్వార్ శివారులోని సర్వే నెంబరు 91 లో పలువురు రియల్ వ్యాపారం కు తెరలేపి అక్రమ లేవుట్ ను ఏర్పాటు చేశారు. చుట్టూ తాత్కాలిక ప్రహరీ నిర్మించి, మెటల్ రోడ్ లు వేసి గేటు నిర్మించి చూపరులను ఆకట్టుకునేలా నాలుగు రాళ్లను పాతి పామ్ ల్యాండ్ గా తీర్చిదిద్దారు. ఇదిలా ఉండగా మండలం లో ప్రధాన రహదారి గా ఉన్న అల్లదుర్గం –మెటల్ కుంట రహదారి పక్కనే ఈ తాతంగామంతా కొనసాగడం నిత్యం ఈ దారి గుండానే అధికారులు ప్రయాణిస్తూ చూస్తూ చూడనట్లు వ్యవహరించడం స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటె ఒక వైపు ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తు ఇంకో వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ కొన్ని భూముల్లో అక్రమ లేఅవుట్లకు తాను ముందు కూర్చుని ఉచిత సలహాలు ఇస్తూ ఇంకో వైపు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా కొన్ని గ్రామ పంచాయతీలకు డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఉద్యోగం చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.. రియల్ వ్యాపారం చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆ ఉద్యోగి, మండల అధికారులను తనవైపు తిప్పుకుంటూ నెల వారిగా మామూళ్లు ఇచ్చి మ్యానేజ్ చేస్తున్నాడని స్థానికుల్లో చర్చనీయాంశమైంది. గతంలో నాగ్వార్ గ్రామంలోని 79 సర్వే నంబర్ లో 4 ఎకరాల 35 గుంటల భూమి విషయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లైన జహీర్, అనిల్ వేరే వ్యక్తి ఆధార్ ను లింక్ చేపించి రైతు బందు ను 5000 చొప్పున పంచుకున్నారని తీవ్ర ఆరోపణలున్నాయి. భూపట్టాదారుడు మోహన్ చనిపోయాడని తెలుసుకున్న వీరిద్దరూ వేరేవ్యక్తి ఆధార్ లింక్ చేయడమే కాకుండా లింక్ అయిన వ్యక్తి నకిలీ మరణ ధ్రువపత్రాలతో మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేపించిన వారిని విధుల నుండి తొలగించకపోవడం గత ప్రభుత్వంలో కొందరు నేతలను నాయకులను ఆశ్రహించడంతో వారిని మొదటి తప్పుక్రింద అధికారులు వదిలేయడంతో వారికి అడ్డుఅదుపు లేకుండా పోయిందని విమర్శలు వచ్చి పడుతున్నాయి.ఎప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి పామ్ ల్యాండ్ ల దందా పై సరైన దర్యాప్తు చేసి బాద్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అక్రమ లేఅవుట్ ఏర్పాటు చేశారని గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ మరియు మండల పంచాయతీ అధికారి అంజలీదేవి దృష్టికి తీసుకెళ్లిన 3 నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం మళ్ళీ తిరిగి అధికారులు స్పందించకపోవడం పట్ల సంగారెడ్డి జిల్లా బీఎస్పీ పార్టీ ఇంఛార్జి పిపడ్ పల్లి మోహన్ అధికారులపై ఫైర్ అయ్యారు.. నోటీసులు ఇచ్చిన తర్వాత డిస్మెంటల్ చేయకుండా అధికారులు ఫోన్ చేసిన అందుబాటులోకి రాకపోవడం కార్యాలయం వెళ్లిన తప్పించుకొని వెళ్లడం పై ఆగ్రహం వ్యక్తంచేశారు.. ఇదే అక్రమ లేఅవుట్ విషయం పై జిల్లా బీఎస్పీ పార్టీ ఇంచార్జి మోహన్ మండల అభివృద్ధి అధికారి షరీఫ్ దృష్టికి తీసుకెళ్లగా డాగ్ లు వేస్తున్నవా బెదిరిస్తున్నవా అని అనడం కరెక్ట్ కాదు అని అగ్రహంచారు.. ఇది ప్రభుత్వ ఆదాయానికి మండల పరాజపరిషత్ అధికారులు దగ్గరుండి గండి కొట్టిస్తున్నారు అనడానికి నిదర్శనమో లేక ఇది దేనికి సంకేతమో ప్రజలకు అర్థమవుతుందన్నారు.

# ఫిబ్రవరి 28 న జరిగే బీసీ రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదం చేయండి

**బీసీ హక్కుల సాధన సమితి**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**ధూళిపాళ ధనుంజయ నాయుడు**



**హైదరాబాద్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**హైదరాబాదులోని మగ్దూం భవన్లో పాత్రికేయులతో మాట్లాడుతూ దేశంలో జరగబోయే జనాభా లెక్కలతో పాటు కుల జనగణన కూడా చేయాలనీ, దామాషా ప్రకారం చట్టసభల్లోనూ, విద్యా వైద్యం ఉపాధి రంగాల్లో ఎవరి వాటా వారికి ఇవ్వాలనే అంశాలపై ఫిబ్రవరి 28 న హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని రాజ్ బహదూర్ గౌర్ హాలులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు, బీసీల హక్కులు, రిజర్వేషన్లకు మద్దతుగా ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఎంఎల్ఏ గారు ప్రారంభిస్తారనీ.,రాజ్ బహదూర్ గౌర్ హాలులో జరిగిన పాత్రికేయుల సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధనుంజయ నాయుడు పేర్కొన్నారు.రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి, కడియాల సురేష్ లతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ , ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కులగణనలో 3.1% ప్రజలు పాల్గొనకపోవడం వలన ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు నమోదు చేసుకొనే అవకాశం కల్పించినందున నమోదు కాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, కుల జన గణన ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు, విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ డిమాండ్ చేశారు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పుతున్న విధంగా బీసీల రిజర్వేషన్ల చట్టం చేసి కేంద్రానికి పంపిన యెడల కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలనీ, కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణమే జనాభా లెక్కలతో కలిపి కుల గణన చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి టి చిరంజీవులు రిటైర్డ్ ఐఎస్ అధికారి, జాజుల శ్రీనివాస్ గౌడ్ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,ప్రొఫెసర్ వై ప్రభంజన్ యాదవ్ ఛైర్మన్ సామాజిక న్యాయ జేఏసీ,దాసు సురేష్ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు,బొమ్మ గాని ప్రభాకర్ ఐఏఎల్ జాతీయ ప్రధానకార్యదర్శి,మేకపోతుల నరేందర్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం,టి ఆర్ చందర్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీసీ టైమ్స్ సూర్యారావు అధ్యక్షులు బీసీ సమాజ్, బత్తుల సిద్దేశ్వర్ బీసీ ఆజాదీ,దేవుళ్ళ సమ్మయ్య రాష్ట్ర బ్యాంక్ వర్డ్ క్లాస్ ఫెడరేషన్ ఛైర్మన్,సమగ్రమైన బీసీల ఎజెండా రూపొందించుకోవడానికి కావలసిన కార్యాచరణ కోసం ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు,బీసీ సంఘాలు, నేతలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# దేశవ్యాప్తంగా

వేములవాడలో శివరాత్రి సందడి

**వేములవాడ:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటున్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు.వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలి ంచేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు అనుమతి ఇవ్వండి

. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనుసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

## రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీకి వెళ్లినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదు : కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి26** సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీ టూర్‌కు వెళ్లిన తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 8 మంది కార్మికులు చిక్కుకుంటే.. ఎన్నికల ప్రచారంలో మునిగి తేలావని మండిపడ్డారు. మూడు నెలలుగా జీతాల్లేక అల్లాడుతున్నామని కార్మికులు వాపోతుంటే ఎన్నికల ప్రచారం ముగించుకుని నిమ్మలంగా మళ్లీ హస్తిన బాటపట్టావని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు ఒక్కడుగు ముందుకు.. వందడుగులు వెనక్కి అన్నట్లుగా ఉందని కేటీఆర్ విమర్శించారు. అక్కడ ఆక్సిజన్ లేదు.. కన్వేయర్ బెల్టు తెగిపోయిందని తెలిపారు. 96 గంటలు దాటినా ఒక్కడుగూ ముందుకు పడటం లేదని తెలిపారు. కాళేశ్వరం పర్రెల మీద శ్రీశైలం అగ్నిప్రమాదం మీద కారు కూతలు కూసి, విషపు రాతలు రాసిన మేధావుల నోళ్లు ఎస్ఎల్‌బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కుంభమేళాలో

ముఖ్యమైన రోజుల్లో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవునా వాహనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈసారి భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా ఉండేందుకు కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్ గా అధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి దీన్ని అమలుచేశారు. స్థానికుల కోసం నిత్యావసర సరకులు తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతించారు. కుంభమేళా ముగిశాక భక్తులు క్షేమంగా తిరుగు పయనం అయ్యేలా ప్రయాగ్‌రాజ్ నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు బుధవారం 350 రైళ్లను రైల్వేశాఖ నడుపుతోంది. జనవరి 13న ప్రారంభమైన ఈ కుంభమేళా దాదాపు 45 రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 63.36 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా కుంభమేళా నిలిచింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం దగ్గర కోట్లాది మంది భక్తులంతా పుణ్యస్నానాలు ఆచరించారు.

## శ్రీ అంకమ్మ దేవాలయంలో ఘనంగా సారే కార్యక్రమాన్ని నిర్వహించిన... పారి వారి కుటుంబం.....




**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం :**నచ్చనేరు గ్రామంలో ప్రజలందరూ కలిసి నూతనంగా నిర్మించుకున్న శ్రీ అంకమ్మ దేవాలయం లో అంకమ్మ దేవత శిలా ప్రతిమను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి ఉదయం సారే.పంపించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు ఉభయదారులు పారి రమేష్ చికోలు చిన్న గున్నయ్య ఇరువురి కుటుంబాలు కలిసి గ్రామంలో ప్రజలందరిని కలుపుకొని పెద్దల సమక్షంలో భక్తుల సమక్షంలో అమ్మవారి సారే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిం చడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా ప్రధాన అర్చకులు శేఖర్ శర్మ చేతుల మీదుగా సారే ను సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాశివునికి అభిషేకం చేసిన ఎంపి!



**సత్తుపల్లి,,ఫిబ్రవరి 26, మన ప్రజాప్రతినిధి న్యూస్:-** ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి,సత్తుపల్లి కి చెందిన రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఛైర్మన్ మువ్వా విజయబాబు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లు మహాశివునికి అభిషేకం చేసి,ప్రత్యేక పూజలు చేశారు.దమ్మపేట మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో గల దుర్గామల్లేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ నిర్వాహకులు గంగాధర్ రావు శాలువాలు కప్పి సత్కరించారు.

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల సంక్షేమం

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి**
**కొయ్యడ వెంకటేశం గౌడ్**



**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం అన్నారు. బుధవారం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో వారు మాట్లాడుతూ. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఏడాదిలో 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశారని కొనియాడారు నిరుద్యోగుల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రాడ్యుయేట్లు అండగా నిలవాలని కోరారు. గురువారం రోజున జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు

రాష్ట్ర విజ్ఞప్తులు ఐదింటికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం. కేబినెట్ ఆమోదం తేవాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, సంజయ్‌లదే. మెట్రో విస్తరణ కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్‌రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదు. కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ పనులు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పనులు మళ్లీ మొదలయ్యాయి. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు యత్నిస్తున్నాం. ప్రస్తుతం ఎస్-ఎల్‌బీసీ వద్ద 11 సంస్థలు పనిచేస్తున్నాయి. సొరంగం వద్ద జరిగింది ప్రమాదం. కాళేశ్వరంలో జరిగింది డిజైన్, నిర్మాణ లోపంతో జరిగిన దుర్ఘటన. హైదరాబాద్‌కు మెట్రో రావడానికి ప్రధాన కారకుడు జైపాల్‌రెడ్డి. కేసీఆర్ వచ్చాక మెట్రో కోసం చేసిందేమీ లేదు. మెట్రో విస్తరణపై కేసీఆర్ పదేళ్లు తాత్సారం చేశారని మండిపడ్డారు. ప్రతి నెలా ఒకటో తేదీకి రూ.22,500 కోట్లు అవసరం. ప్రస్తుతం ఆదాయం రూ.18,500 కోట్లు మాత్రమే ఉంది.

## ఫార్మసీరంగంలో

ప్రపంచవ్యాప్తంగా ప్రజ లకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవస రాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ -25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం.

## జనాభా ప్రాతిపదికన

ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు.